క్లుప్తంగా

అభినందన



వర్ధన్నపేట : కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా నియామకమైన ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావును ఆదివారం ఆమె స్వగృహంలో వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పూలబొకే అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ సమ్మెట సుధీర్, నాయకులు సమ్మెట రాంబాబు, బంగారు సదానందం, ఎర్ర శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



పర్వతగిరి : గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన పట్టాపురం ఏకాంతంగౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదివారం ఏకాంతంగౌడ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు



చెన్నారావుపేట : మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. రోడ్డు వెడల్పులో భాగంగా అడ్డుగా ఉన్న ఇళ్లను తొలగిస్తున్నారు. సర్పంచ్ కుండె మల్లయ్య మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

జీపీకి ఫ్రిజ్ అందజేత



జీపీకి ఫ్రిజ్ అందజేస్తున్న దాత వెంకటయ్య

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గ్రామ పంచాయతీకి అదే గ్రామానికి చెందిన దాత జినుకల వెంకటయ్య ఆదివారం ఫ్రిజ్‌ను అందజేశారు. సర్పంచ్ గొర్రె కవితారవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు దాతల సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఉమారాణి, ఉపసర్పంచ్ రాములు, నాయకులు బండి వెంకన్న పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం




విరాళం అందజేస్తున్న మండల బ్రదర్స్

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలోగల శివాలయం పునర్నిర్మాణానికి మండల బ్రదర్స్ తమ భక్తిని, దాతృ గుణాన్ని చాటుకున్నారు. ఆదివారం శివాలయం అభివృద్ధికోసం మండపం చుట్టూ ఐరన్ గ్రిల్స్ తదిరాల కోసం మండల రజిత, లింగమూర్తి, మండల మహేశ్వరి,రాజేందర్, మండల జ్యోతి, భాస్కర్ బ్రదర్స్ దంపతులు రూ 2.5 లక్షలు కమిటీకి అందజేశారు. సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ బానోత్ పద్మశ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాయకులు బందెల రమేష్‌బాబు, సురేందర్, యాదగిరి, గణేష్, సతీష్, రంజిత్ పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని మైలారంలో నిర్మిస్తున్న రామాలయ ధ్వజస్తంభ ఏర్పాటుకు గ్రామానికి చెందిన గబ్బెట బాబు రూ.11,151లను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందించారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



రాయపర్తి : మండలంలోని ఏకే తండాలో ధరావత్ మీట్యాకు చెందిన దుక్కిటెద్దు ఆదివారం ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తోంది. కాగా పక్కనే 11కేవీ వైరు తెగి ఉండడంతో విద్యుదాఘాతానికి గురై దుక్కిటెద్దు అక్కడికక్కడే మృతిచెందింది. రూ.50వేల విలువ చేసే ఎద్దు మృతిచెందడంతో రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బాధితులకు అండగా ఉంటా..

రాయపర్తి: మండలకేంద్రంతోపాటు మండలంలోని దుబ్బతండా, పెర్కవేడులో తేరాల యాదగిరి మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే పెర్కవేడులో నిర్వహించిన వివాహ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.

గుప్పుమంటున్న గుడుంబా

- దాడులు చేసినా ఆగని దందా..
- రాత్రికి రాత్రే పట్టణాలకు, మండల కేంద్రాలకు తరలింపు



గుడుంబా తయారుచేస్తున్న బట్టీని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్, స్థానిక పోలీసులు(ఫైల్)

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో, తండాల్లో గుడుంబా తయారీ జోరుగా సాగుతోంది. రాత్రికి రాత్రే గుడుంబాను తయారుచేసి తెల్లారే సరికి పట్టణాలకు, మండలకేంద్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు దాడులు చేసినప్పటికీ గుడుంబా తయారీ మాత్రం ఆగడంలేదు. అధికారులు ఇళ్లలో వెతికితే.. వ్యవసాయ బావుల వద్ద గుడుంబా తయారుచేస్తున్నారు. కాగా కరోనా సమయం వరకు గుడుంబా తయారీ పూర్తిగా కంట్రోల్ చేశారు. అప్పట్లో గుడుంబా తయారీదారులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం నుంచి రుణాలను అందించి వారు వ్యాపారాలు చేసుకునేలా పారితోషికాలను సైతం అందించారు. దీంతో మండలం మొత్తం గుడుంబా నియంత్రణలోకి వచ్చింది. అమ్మకాలు, తయారీ పూర్తిగా తగ్గిపోయింది. గత ఆరునెలల నుంచి గుడుంబా తయారీపై మళ్లీ ఎక్కువగా పెరిగింది.

మద్యం ధరలు పెరగడమే కారణం..

రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా తాగడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, దానిని పూర్తిగా నియంత్రించాలనే ఉద్దేశంతో ప్రజల్లో అవగాహన కల్పించారు. కాని కరోనా తర్వాత మళ్లీ ఒక్కసారి మద్యం ధరలు పెరగడమే కాకుండా గ్రామస్థాయిలో బెల్టు షాపులకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇవ్వడం, వైన్స్ షాపు యాజమానులు సిండికేట్ అయి వారికి ఎమ్మార్పీ కంటే రూ.10 నుంచి రూ.20లు వసూలు చేయడం వల్ల జేబులకు చిల్లులు పడుతున్నాయి. దీంతో ఖర్చు పెరుగుతుందే తప్పా.. ఆదాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా పోలీసులు గ్రామస్థాయిలో బెల్టుషాపులను కంట్రోల్ చేయడమే కాకుండా, గుడుంబా తయారు చేయకుండా అధికారులు నియంత్రించాలని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

చర్యలు తప్పవు

మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా తయారీ పూర్తిగా కంట్రోల్ చేశాం, ఇటీవల మళ్లీ తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నాం. ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను తయారు చేసి, అమ్మిన చట్టపరంగా చర్యలు తప్పవు.

– రాజసమ్మయ్య, ఎక్సైజ్ సీఐ, నర్సంపేట

మెరుగైన వైద్యసేవలకు సబ్‌సెంటర్లు



పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హెల్త్ సబ్‌సెంటర్ల నిర్మాణాలు చేయిస్తున్నారని వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, సర్పంచ్ గొర్రె కవితారవి అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్‌లో ఎన్‌హెచ్‌ఎం నిధులు రూ.20లక్షలతో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ వైద్య రంగం మరింత బలోపేతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రత్నాకర్, ఉపసర్పంచ్ కుదురుపాక రాములు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, వెంకటయ్య, రాంప్రసాద్‌రెడ్డి, కాంట్రాక్టర్ రుద్రారపు పైడయ్య పాల్గొన్నారు.

‘బాధితులకు పరిహారం అందేలా చూస్తా’



మాట్లాడుతున్న తహసీల్దార్ విశ్వనారాయణ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని గరీబ్‌నగర్, కీర్తినగర్, జాన్‌పాక్, ధర్మారం గ్రామాలలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సానికి నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరఫున సాయం అందేలా చూస్తానని తహసీల్దార్ విశ్వనారాయణ అన్నారు. ఆదివారం కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్‌తో కలిసి ఆయా ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నష్టం జరిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరఫున సాయం అందేలా చూస్తానని, అధైర్యపడవద్దని అన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం దిగుమతిపై మిల్లర్లు ఆంక్షలు విధించొద్దు

వర్ధన్నపేట : కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం లోడుతో వచ్చే లారీలను వెంటనే దిగుమతి చేసుకోవాలని వర్ధన్నపేట ఎస్సై రామారావు తెలిపారు. అలాగే మిల్లర్లు రైతులకు ఎలాంటి ఆంక్షలు విధించొద్దని ఆయన అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణంలోని ఓ రైస్‌మిల్లులో ధాన్యం దిగుమతిపై వివాదం నెలకొనడంతో సమాచారం అందుకున్న ఎస్సై రామారావు స్థానిక మిల్లు వద్దకు వెళ్లి ఆయా యాజమాన్యంతో మాట్లాడారు. రైతులకు మిల్లరు కు మధ్య ఎలాంటి వివాదం లేకుండా ధాన్యం లోడు దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యంలో తాలు, చెత్త, మట్టి పెల్లలు లేకుండా శుభ్రంగా తీసుకురావాలని ఆయన సూచించారు. అదే విధంగా రైతులను కొనుగోలు కేంద్ర నిర్వాహకులు లేదా రైస్ మిల్లర్ల యజమానులు ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. ధాన్యం కాంటా సమయంలో తరుగు పేరుతో ఎక్కువ తూకం వేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

దేశ సేవకే ‘గాంధీ’ కుటుంబం



దుగ్గొండి: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాధవరెడ్డి



నెక్కొండ: రాజీవ్‌గాంధీ వర్ధంతిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి : స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటివరకు గాంధీ కుటుంబం దేశానికే సేవ చేస్తోందని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ నిస్వార్థంగా సేవచేశారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, గోపాల్‌నాయక్, ఇంద్రదేవ్, నర్సింగరావు, నర్సింహారెడ్డి, మాదాసి సాంబయ్య, వెంకటరెడ్డి, కోరె రాజేష్, నరిగే ప్రవీణ్, రామారావు, రవి, బుచ్చయ్య పాల్గొన్నారు.



నర్సంపేట: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాజీవ్‌గాంధీ వర్ధంతి

నర్సంపేట : దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చింతల సాంబరెడ్డి, ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మెరుగు సాంబయ్య, ముత్తినేని వెంకన్న, నూనె పద్మ, ఇస్లావత్ పద్మభాయి, ఆడెపు రమాదేవి, కంచర్ల వెంకన్న, ఓర్సు సాంబయ్య పాల్గొన్నారు.

యువతలో రాజకీయ చైతన్యం

నెక్కొండ : యువతకు 18సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి వారిలో రాజకీయ చైతన్యాన్ని తీసుక వచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజీవ్‌గాంధీ దూరదృష్టితో ఆలోచనలకు పదును పెట్టి ప్రపంచ దేశాలతో భారత్ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పోటీపడుతూ.. నేటి ఇంటర్నెట్ సేవలకు కృషి చేశారని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం యువత, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్లవాడ ఎంపీటీసీ మాలోత్ రవినాయక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..



రాయపర్తిలో ..

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్రపటానికి మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు హంస వీరేంద్రనాథ్, ఆకుల అశోక్, జైపాల్ రెడ్డి, వనపర్తి చేరాలు, దొంతి బాబు, హంస భద్రయ్య, మోహన్‌రెడ్డి, రవి, లక్క విజేందర్, హంస నవీన్‌లు ఉన్నారు.

సంగెం : మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం రాజీవ్ చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుపాకి సంతోష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ గ్రామ పంచాయతీలకు అధికారాలు బదలాయించారని, ఐటీకి పునాదులు వేశారన్నారు. రాజీవ్ చూపిన మార్గంలో యువత నడవాలని పిలుపునిచ్చారు. ఇండియా పెంతకోస్తు



సంగెం: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంఘానికి కుర్చీలు బహూకరించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేశ్, మండల యూత్ అధ్యక్షుడు ఆగపాటి రాజు, నాయకులు పులి సాంబయ్య, మెట్టుపల్లి భాస్కర్, మునుకుంట్ల శ్రీనివాస్, గుండేటి బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కృష్ణమాచార్యులు, మచ్చ నీలయ్య, కృష్ణారెడ్డి, నారాయణ, గబ్బెట బాబు, ఇల్లందుల భగవాన్, చిర్ర మల్లయ్య, శ్రీనివాస్, మచ్చ రమేష్, గారె భిక్షపతి, కుంట రాజు, యాకూబ్ బైరుపాక రవి, వెంకట్, అంజి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలకు చోటు లేదా?



రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వర్ధన్నపేట : పట్టణ సుందరీకరణ పేరుతో మహనీయుల విగ్రహాలకు చోటు లేకుండా పోయిందని, తొలగించిన విగ్రహాలను పక్కకు పడేసి అవమానిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎండీ చోటే, జక్కి శ్రీకాంత్ అన్నారు. దివంగత నేత రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజీవ్ విగ్రహాన్ని తొలగించి ఆర్టీసీ బస్టాండ్‌లో పక్కకు పెట్టారన్నారు. అదే విధంగా గతంలో మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలను తొలగించారన్నారు. బాధ్యుడైన మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోశాల వెంకన్న, ఎండీ అప్సర్, తిరుమల భాస్కర్, మల్లెపాక సమ్మయ్య, బుచ్చిమల్లు, పుల్ల సుధాకర్‌గౌడ్, సదానందంగౌడ్, గద్దం సమ్మయ్య, తాళ్లపెల్లి యాదగిరిగౌడ్, మల్లు నాయక్, దేవేందర్, లక్ష్మీనారాయణ, రాములు, ఏలియా, మల్లెపాక రాజు, భిక్షపతి పాల్గొన్నారు.

నేటినుంచి శివాలయ ప్రతిష్ఠాపనోత్సవం



ఎల్గూర్‌రంగంపేట శివాలయం

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేట చెరువు సమీపంలో శివాలయ పునర్నిర్మాణంలో భాగంగా శివలింగం, గణపతి, పార్వతిదేవి, నవగ్రహాలు, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభం, నంది, ద్వారపాలకుల యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఈ నెల 22నుంచి 25 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రకటనలో తెలిపింది. 22వ తేదీ సోమవారం విగ్రహాల ఊరేగింపు, గణపతి పూజ, 23న అమ్మవారి పూజ , దంపతులచే హోమం, పూజ, సాయంత్రం జలాదీ వాసం 24న విగ్రహ పూజలు, దంపతులచే పూజ, సాయంత్రం కుంకుమ పూజ, ధాన్యాది వాసం, 25వ తేదీన విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ , ధ్వజస్తంభం, నవగ్రహాల ప్రతిష్ఠ, పూర్ణాహుతి మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ పిలుపునిచ్చారు.

మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక



వర్ధన్నపేట: నూతన కమిటీతో సంఘం పెద్దలు

వర్ధన్నపేట : పట్టణంలోని మేరు సంఘం భవనంలో మేరు సంఘం మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మునిగాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా దీకొంత యుగంధర్, కీర్తి తానీషా, దోమకొండ రాము, మాడిశెట్టి లక్ష్మణ్, దోమకొండ ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శిగా దోమకొండ ప్రభాకర్, కార్యదర్శులుగా తెంబరేవి వెంకటేశ్వర్లు, కీర్తి రాందాస్, దీకొండ అమర్, దోమకొండ యాకాంబ్రం, కీర్తి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కీర్తి బాబురావుతో పాటు నిర్వాహక కార్యదర్శులుగా దోమకొండ యాకాంబ్రం, రాపర్తి రమేష్, సంగ అభినవ్, కీర్తి ఉపేందర్, సంగ నర్సింహ రాములును ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వేణుగోపాల్ తెలిపారు.

రాయపర్తి మండల కమిటీ ఎన్నిక

రాయపర్తి: మేరు సంఘం మండల అధ్యక్షుడిగా బొమ్మిదేని నారాయణ, ప్రధానకార్యదర్శిగా బొమ్మిదేని కోటేశ్వర్, కోశాధికారిగా గూడూరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గట్ల సధానందం, 18 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

అమ్మకం ప్రకటన-సహిత-ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2 హైదరాబాద్ వద్ద

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్: 040-24756467

R.P.No.500/2018 తేది: 08.05.2023

రికవరీ ఆఫ్ డెట్స్ ద్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993తో చదువబడే ఆదాయపన్ను చట్టం 1961కి రెండవ షెడ్యూలులోని రూల్స్ 38, 52(2) క్రింద అమ్మకం ప్రకటన

(CH-1) బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖైరతాబాద్ బ్రాంచ్, హైదరాబాద్

వర్సెస్

(CD-1) మెసర్స్ కోహిమా ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం వహించబడుచున్నది, నమోదిత కార్యాలయం: 13/1321, 18వ మెయిన్ రోడ్డు, అన్నానగర్ (వెస్ట్), చెన్నై-600040

(CD-2) శ్రీ సురేంద్రనాథ్ కత్రి తండ్రి శ్రీ అప్పారెడ్డి, నివాసం: ఫ్లాట్ నం. 502, భవానీ ఎన్‌క్లేవ్, వెంకట్రావ్ నగర్, వీధి నం. 10, పి.జి.రోడ్, సికింద్రాబాద్

(CD-3) శ్రీ యుగంధర్ రెడ్డి మహేశ్వరం తండ్రి శ్రీ ఎం. సుభాష్‌రెడ్డి, నివాసం: 8-1-44, ఫ్లాట్ నం. 21, సాయితిరుమల హోమ్స్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్

(CD-4) శ్రీ రవికుమార్ నూతలపాటి తండ్రి శ్రీ ఎన్.ఎ.దుబ్బా.అజారయ్య, నివాసం: 10-2-174/104, వీధి నం. 6, వెస్ట్‌మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500 003

(CD-5) శ్రీమతి బి.శారద భర్త శ్రీ బి. ధర్మారెడ్డి, వయస్సు: మేజర్, నివాసం: 3-4-763/14, బర్కత్‌పురా, హైదరాబాద్-500027

(CD-6) శ్రీ ప్రదీప్ రెడ్డి మహేశ్వరం తండ్రి శ్రీ ఎం. సుభాష్‌రెడ్డి, నివాసం: 8-1-44, ఫ్లాట్ నం. 21, సాయితిరుమల హోమ్స్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్

(CD-7) మెసర్స్ ఎటర్నస్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం వహించబడుచున్నది, నమోదిత కార్యాలయం: బి-87, మూడవ అంతస్తు, లేన్ నం. 3, వీధి నం. 3, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీ, బేగంపేట్, సికింద్రాబాద్-500 003

రికవరీ ఆఫ్ డెట్స్ ద్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 19(22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-II, హైదరాబాద్ వారిచే RP No.500/2018, తేది 06.04.2018 గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడింది.

ఆదాయపన్ను చట్టం, 1961కి రెండవ మరియు మూడవ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశించిన **రూ.40,61,15,976.22 (నలభై కోట్ల అరవైఒక్క లక్షల పదిహేను వేల తొమ్మిదివందల డెబ్బై ఆరు రూపాయల ఇరవైరెండు పైసలు మాత్రమే)**తో పాటు వడ్డీ, వ్యయాలు మొదలైనవాటిని సర్టిఫికెట్ డెటార్స్ నుంచి రాబట్టుకొనుటకు దిగువ సంతకందారు **RP No.500/2018** లో రికవరీ ప్రొసీడింగ్స్ చేపట్టారు.

మరియు రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు దిగువ జతచేసిన షెడ్యూల్‌లో పేర్కొన్న తనఖాపెట్టిన/ అటాచ్‌చేసిన ఆస్తి అమ్మకానికి దిగువ సంతకందారు ఆదేశించారు.

మరియు **22.06.2023**న (అమ్మకానికి నిర్ణయించిన తేది) **మొత్తం రూ.40,61,15,976.22 (నలభై కోట్ల అరవైఒక్క లక్షల పదిహేను వేల తొమ్మిదివందల డెబ్బై ఆరు రూపాయల ఇరవైరెండు పైసలు మాత్రమే)** ప్లస్ రికవరీ సర్టిఫికెట్ తేదీ నుండి ఆదేశించిన విధంగా వడ్డీ ప్లస్ వ్యయం బకాయిగా ఉంటాయి.

వాయిదాకు సంబంధించి ఏదేని ఆదేశం లేనట్లయితే, సదరు ఆస్తి **22.06.2023**న ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని మరియు సర్వీస్ ప్రొవైడర్ **"ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ - ఆక్షన్ టైగర్", అహ్మదాబాద్, సంప్రదించు వ్యక్తి : శ్రీ ప్రవీణ్‌కుమార్ మరియు సంప్రదించు నం.:9722778828, మెయిల్ ఐడి: praveen.thevar@auctiontiger.net** లేదా **telangana@auctiontiger.net** వారిచే వెబ్‌సైట్ **https://drt.auctiontiger.net** ద్వారా **"ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్"** ద్వారా బిడ్డింగ్ నిర్వహించబడుతుంది.

మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: **శ్రీమతి ఎస్.అనురాధ (చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి), బ్యాంక్ ఆఫ్ బరోడా, సైఫాబాద్, హైదరాబాద్, మొబైల్ నం. 9740202350,** మెయిల్ ఐడి: **armhyd@bankofbaroda.com,** షెడ్యూలు ఆస్తి విచారణ, తనిఖీ కోసం, వేలం అమ్మకం క్రింద ఉన్న టైటిల్ డీడ్స్ కాపీలు మరియు ఇటీవలి ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్‌ను తగినంత జాగ్రత్తగా చదువుకోవలెను మరియు ఆస్తి టైటిల్ గురించి తమంతటతాము సంతృప్తి చెందవలెను.

నియమ నిబంధనలు

1) షెడ్యూల్‌లో తెలిపిన విధంగా స్థిరాస్తి అమ్మకం ఉంటుంది. 2) ఆస్తి **లాట్ నం. 1 రూ.1,08,00,000/-** మరియు **లాట్ నం. 2 రూ.4,76,00,000/-** రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు. 3) ఆస్తులు **22.06.2023న ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.** వరకు వేలానికి ఉంచబడును. 4) ఈ అమ్మకానికి సంబంధించి ఏదేని విధి నిర్వహిస్తున్న ఏ అధికారి లేదా ఏ ఇతర వ్యక్తి అమ్మబడే ఆస్తికి సంబంధించి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బిడ్డు వేయకూడదు, ఏదేని ప్రయోజనం పొందకూడదు లేదా పొందేందుకు ప్రయత్నించరాదు. ఆదాయపన్ను చట్టం 1961కి రెండవ షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన నిబంధనలకు మరియు ఆదాయ పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్ 1962, అందులో రూపొందించబడిన నియమాలకు లోబడి అమ్మకం ఉంటుంది. 5) బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేందుకు తమ బిడ్లు దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు, విధానం, దరఖాస్తు ఫారం మొదలైనవాటి కోసం వెబ్‌సైట్: **https://drt.auctiontiger.net** చూడవలసిందిగా సూచించబడుచున్నారు. 6) జతపరచిన షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాలు దిగువ సంతకందారుకు తెలిసిన సమాచారం మేరకు తెలియజేయబడినవి అయితే ఈ ప్రకటనలో ఏదేని పొరపాటు, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా వదిలివేయుటకు దిగువ సంతకందారు జవాబుదారీ కాదు. 7) అత్యధిక బిడ్డరు ఆస్తి కొనుగోలుదారుగా ప్రకటించబడతారు అయితే అతను ఎల్లప్పుడూ బిడ్డు వేయడానికి న్యాయపరంగా అర్హత కలిగి ఉండాలి మరియు అయితే తదుపరి అతనిచే బిడ్డు చేయబడే మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫరు చేసిన ధర తగినంతగా లేదని స్పష్టంగా కనిపించినప్పుడు అవిధంగా చేసేందుకు ఆమోదయోగ్యంకాని సందర్భంలో అత్యధిక బిడ్ అంగీకారాన్ని తిరస్కరించడం దిగువ సంతకందారు విచక్షణ మేరకు ఉంటుంది. 8) బిడ్డరు రిజర్వు ధరలో 10% బయానాను Account No.25680200002786 మరియు IFSC Code: BARB0 (సున్న) ADAHYD క్రెడిట్‌కు RTGS/NEFT/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా గాని లేదా "Registrar, DRT-2, Hyderabad" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/ పేఆర్డర్ ద్వారా గాని **19.06.2023**లోగా డిపాజిట్ చేయాలి.ప్రతీ లాట్ కోసం విడి వేలం దరఖాస్తు మరియు బయానా దాఖలు చేయవలెను. 9) **సఫలీకృత బిడ్డరు పాట కొట్టివేయబడిన వెంటనే 10% బయానా మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత కొనుగోలు ప్రతిఫలంలో 25% మరుసటి పనిరోజున అంటే మ.3.00 గం.లోగా పైన పేరా 8లో పేర్కొన్న వివరాల ప్రకారం సదరు ఖాతాలో చెల్లించాలి. ఒకవేళ మరుసటి పనిరోజు సెలవుదినం లేదా ఆదివారం అయినట్లయితే, ఆ మరుసటి పనిరోజున చెల్లించాలి. కొనుగోలు ప్రతిఫలంలో మిగతా 75% వేలం తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి.** 10) పైన తెలిపినదానికి అదనంగా, కొనుగోలుదారు పౌండేజి ఫీజు రూ.1000/- వరకు 2% వంతున "Registrar, DRT-2, Hyderabad" వద్ద మరియు సదరు మొత్తం రూ.1000/- కంటే అధికంగా ఉంటే 1% వంతున "Registrar, DRT-2, Hyderabad" పేరున డి.డి. ద్వారా డిపాజిట్ కూడా చేయాలి. 11) నిర్ణీత వ్యవధిలో చెల్లింపు చేయడంలో విఫలమైతే, అమ్మకం ఖర్చులను భరించిన తర్వాత డిపాజిట్‌ను దిగువ సంతకందారు తగిన విధంగా ఉందని భావిస్తే, ప్రభుత్వానికి స్వాధీనం చేస్తారు. మరియు డిఫాల్టింగ్ కొనుగోలుదారు ఆస్తికి లేదా ఆ తర్వాత విక్రయించబడే దానికోసం మొత్తంలో ఏదేని భాగానికి అన్ని క్లెయిమ్‌లను కోల్పోతారు. అమ్మకం యొక్క కొత్త ప్రకటన జారీ చేసిన తరువాత ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది. 12) ఆస్తి కోసం బిడ్డింగ్ చేసే కొనుగోలుదారు అమలులో ఉన్న వర్తించే చట్టాలకు కట్టుబడి ఉన్నట్లుగా రూఢీ చేసుకోవాలి. ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు " అక్కడ ఏమున్నదో అదే"** నిబంధనపై విక్రయించబడుచున్నది. బిడ్డర్లు ఆస్తికి సంబంధించి యాజమాన్యత, తాకట్టు రుణభారాలు, ఛార్జీలు లేదా పన్నులు మొదలైనటువంటి చట్టబద్ధమైన బకాయిల గురించి తమ స్వంత విచారణలు జరుపుకోవలెను. బిడ్డర్లు బిడ్లు దాఖలు చేసేముందు తాము తగినంత జాగ్రత్తగా పరిశీలించి దాఖలు చేశారని భావించబడుతుంది. 13) ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** విక్రయించబడును. 14) ఏ కారణం తెలుపకుండా బిడ్లు సహేతుకంగా లేవని కనుగొనబడితే ఏదేని లేదా అన్ని బిడ్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా ఎప్పుడైనా వేలం వాయిదా వేయు హక్కు దిగువ సంతకందారుకు కలదు.

అమ్మకానికి ఉంచిన స్థిరాస్తుల వివరణ

తెలంగాణ, హనుమకొండ జిల్లా, హనుమకొండ మండలం, వడ్డేపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయపాల్ కాలనీ వద్దగల సర్వే నం. 406 మరియు 407లోని 138 చ.గజాలు + 133 చ.గజాలు - 271 చ.గజాల విస్తీర్ణం గల భూమిలోని ఖాళీ ప్లాట్ యావత్తు.

లాట్ నం.1 : షెడ్యూల్ నం.1 : సర్టిఫికెట్ డెటార్ నం. 3 అయిన శ్రీ యుగంధర్ రెడ్డి మహేశ్వరంకు చెందిన, SRO వరంగల్ వద్ద నమోదైన పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నం. 522/1998 ప్రకారం వరంగల్ జిల్లా, హనుమకొండ మండలం, వడ్డేపల్లి గ్రామం వద్దగల సర్వే నం. 406 మరియు 407లోని 138 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 60 అ. వెడల్పు రోడ్డు, **దక్షిణం:** శ్రీ ప్రదీప్‌రెడ్డి ఫ్లాట్, **తూర్పు:** 30 అ. వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** ఎం. సరిత మరియు ఎం. సుభాష్‌రెడ్డి ఫ్లాట్.

షెడ్యూల్ నం.2 : సర్టిఫికెట్ డెటార్ నం. 6 అయిన శ్రీ ప్రదీప్ రెడ్డి మహేశ్వరం అలియాస్ ప్రతాప్‌రెడ్డి మహేశ్వరంకు చెందిన, SRO వరంగల్ వద్ద నమోదైన పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నం. 522/1998 ప్రకారం వరంగల్ జిల్లా, హనుమకొండ మండలం, వడ్డేపల్లి గ్రామం వద్దగల సర్వే నం. 406 మరియు 407లోని 133 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ఎం.యుగంధర్‌రెడ్డి ఫ్లాట్, **దక్షిణం:** ఇతరుల ఫ్లాట్, **తూర్పు:** 30 అ. వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** ఎం. సరిత మరియు ఎం. సుభాష్‌రెడ్డి ఫ్లాట్.

లాట్ నం.2 : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం గ్రామీణ మండలం, కాతేరు గ్రామం, ఖాతా నం. 667, సర్వే నం. 118 వద్ద గల ఎ.1.36 విస్తీర్ణం గల వ్యవసాయ భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** బి.సూర్యకాంతం భూమి, **దక్షిణం:** మోడ్రన్ బ్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, **తూర్పు:** ఈ భూమి మరియు కె. తాతబ్బాయి మధ్య డొంక దారి, **పశ్చిమం:** ఇ. నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి.

వేలం వివరాలు

లాట్	వేలం తేది	బిడ్ల దాఖలుకు చివరి తేది	వేలం సమయం	రిజర్వు ధర	10% బయానా మొత్తం	బిడ్ పెంపుదల మొత్తం
లాట్ నం.1	22.06.2023	19.06.2023	ఉ.11.00 గం. నుండి ఉ.11.30 గం.	రూ. 1,08,00,000/-	రూ. 10,80,000/-	రూ.50,000/-
లాట్ నం.2			ఉ.11.30 గం. నుండి మ.12.00 గం.	రూ. 4,76,00,000/-	రూ. 47,60,000/-	రూ.50,000/-

నాచే స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క సీల్‌తో **08 మే, 2023**న ఇవ్వబడింది.

(ప్రశాంత్ కంత్రానియ)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్-500001